# డబ్బా నీళ్లు స్వచ్ఛమేనా..!

**-మినరల్ పేరిట జనరల్ వాటర్ దందా**
**-పుట్ట గొడుగుల్లా ఆర్వో ప్లాంట్లు**
**-ప్రమాణాలకు పాతర.. నాణ్యతకు తిలోదకాలు**
**-తాగిన జనాలు అనారోగ్యం పాలు**
**-పట్టించుకోని అధికార యంత్రాంగం**



హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త

మీ క్యాన్ వాటర్లో శుద్ధి ఎంతో ఎప్పుడైనా గమనించారా? తుప్పు పట్టిన యంత్రాలు..నాచు, పాకురుతో నీటి నిల్వ ట్యాంకులు..ఏళ్ల తరబడి వాడుతున్న క్యాన్లు..ప్లాంట్ల పరిసరాల్లో పాటించని పరిశుభ్రత.. కనిపించని నీటి శుద్ధి ప్రక్రియ.. అనుమతుల మాటేమో గానీ.. ఆర్వో ప్లాంట్లు మాత్రం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మహానగరంలో మినరల్ పేరిట జనరల్ వాటర్ దందా బాహాటంగానే కొనసాగుతోంది. ఆర్వో ప్లాంట్లకు లైసెన్స్ ఉందా? నిర్వాహకులు ప్రమాణాలు పాటిస్తున్నారా? నీటి పరీక్షలు చేస్తున్నారా? ట్యాంకులు, క్యాన్ల పరిశుభ్రత పరిస్థితేంటి? అనే వాటిపై కనీస తనిఖీలు, పరిశోధనలు లేకుండా పోయింది. తనిఖీలు చేయాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి పట్టించుకోకపోవడంతో సరిగ్గా శుద్ధి కాని జలం కొనుగోలు చేసి తాగుతున్న సిటీజనులు రోగాల బారిన పడుతున్నారు. నగర పరిధిలో భారతీయ ప్రమాణాల సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) నాణ్యతా ప్రమాణాలున్న తాగు నీటి ప్లాంట్లను వేళ్లపై లెక్కించవచ్చు. అనధికారికంగా వెలసినవి కోకొల్లలు. బీఐఎస్ సంస్థ నుంచి లైసెన్స్ తీసుకోవడం, ప్లాంట్, నాణ్యతా ప్రమాణాల పరీక్షల కోసం ల్యాబ్ నిర్మాణాలకు రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. అదే అనుమతి లేకుండా ఇంట్లోనే నాసిరకం ప్లాంటును ఏర్పాటు చేస్తే రూ.2 లక్షల వ్యయం మించదు. దీంతో కొందరు వీటినే ఏర్పాటు చేసి నాణ్యతను గాలికి వదిలేసి నీటి వ్యాపారం చేస్తుండడం గమనార్హం. రివర్స్ ఓస్మోసిస్ (ఆర్వో) ప్లాంట్ల ద్వారా విక్రయించే క్యాన్ వాటర్ మినరల్ నీరు అనుకుంటే పొరపాటే. సాధారణంగా నీళ్లలో సోడియం సల్ఫేట్,
కాల్షియం కార్బోనేట్, పొటాషియం, మెగ్నీషియం సల్ఫేట్ లాంటి కొన్ని ఖనిజాలను అదనంగా కలిపితే మినరల్ నీరు అవుతోంది. కానీ ఇవీ కేవలం కొన్ని కార్పొరేట్ కంపెనీలు మాత్రమే పాటిస్తున్నాయి. ఎక్కడ పడితే అక్కడ కాలనీలో ఏర్పాటైన ఆర్వో ప్లాంట్లలో మాత్రం మచ్చుకైనా కనిపించడం లేదు.

### అందుకే ఆరోగ్యానికి ముప్పు..

నల్లా నీటి మాటేమో గానీ.. ఆర్వో ప్లాంట్ నీరు తాగితే ఆరోగ్యానికి హానికరమని పలువురు పేర్కొంటున్నారు. ఈ నీటిని తాగితే శరీరంలో నిల్వ ఉన్న నీటిలో కరిగిన ఎలక్ట్రోలైట్స్ నాశనం అవుతాయి. అవయవాలు శక్తిని కోల్పోతాయి. మొదట్లో అలసట, బలహీనత, తలనొప్పి ఆ తర్వాత క్రమంగా కండరాల తిమ్మిర్లు, క్యాల్షియం లోపం, అధిక రక్తపోటు, హార్ట్ డిసీజ్, గ్యాస్ట్రిక్ అల్సర్, పొట్టలో పుండ్లు, గర్భధారణ సమస్యలు, కామెర్లు, రక్తహీనత, పగుళ్లు, పెరుగుదలలో లోపాలు, గుండె బలహీన పడటం, గుండె సమస్యల వంటి దుష్ప్రభావాలకు దారితీస్తుంది. ఆరోగ్యానికి క్యాన్ వాటర్ ముప్పు అని వైద్యులు హెచ్చరిస్తుంటారు.

### శుద్ధి చేయకుండానే..

భూగర్భ జలాలను మోటారు బోరు ద్వారా తోడి సరిగ్గా శుద్ధి చేయకుండా నీటిని క్యాన్లలో నింపి విక్రయిస్తున్నారు కొందరు.. నిబంధనల ప్రకారం నీటిని 12సార్లు శుద్ధి ప్రక్రియ జరపాలి. ఫిల్టరింగ్, ఎరేషన్, కార్బన్ ఫ్యాక్టరైజేషన్ లాంటి ప్రక్రియలు నిర్వహించాలి. ఆ తర్వాత నీటిని డబ్బాల్లో నింపే ముందు 48 గంటల పాటు నిల్వ ఉంచి ఆ తర్వాత కెమిస్ట్ పరీక్షలు జరపాలి. ఇందుకోసం నాణ్యత పరికరాలతో కూడిన మైక్రో బయోలాజికల్ ల్యాబ్ ఉండాలి. కెమిసిస్ట్ ద్వారా ఎప్పటికప్పుడు నీటిని పరీక్షలు నిర్వహించాలి. నీటిలో ఎలాంటి క్రిములున్నాయి? బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఉన్నాయా? అని నమూనాలు సేకరించి పరీక్షలు జరపాలి. తాగునీటిలో టీడీఎస్ 30 ఉండాలి. కానీ.. ఆయా ప్లాంట్లలో నమూనాలను పరీక్షించే ల్యాబ్, నిపుణులు, మైక్రోబయోలజిస్టులు లేరు. కేవలం ప్లాంట్లలో ఏదో ట్యాంకు పెట్టేసి లోపల యంత్రాన్ని అమర్చి నీటిని అందులోంచి రివర్స్ ఓస్మోసిస్ చేసి విక్రయిస్తున్నారు. ప్రమాణాలు పాటిస్తున్న దాఖలాలు మచ్చుకైనా కానరావడంలేదు. కొన్ని ప్లాంట్లలో అసలు పీహెచ్ మీటరే ఉపయోగించడం లేదనేది బహిరంగ రహస్యం.

### ఖర్చు తగ్గించుకునేందుకు..

అనధికారిక ప్లాంట్లలో ప్రతి 20 లీటర్ల నీటి శుద్ధికి నిర్వాహకులు రూ.4 ఖర్చు చేస్తున్నారు. జనం నుంచి రూ.15 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నారు. ఐఎస్ఐ ప్రమాణాలున్న నీటికి రూ.15 వ్యయమవుతోంది. వీటి ధర బహిరంగ మార్కెట్లో రూ.35 నుంచి రూ.80 వరకు ఉంది. ఐఎస్ ప్రమాణాల ప్రకారం నీటిని నింపే సీసాలు, క్యాన్లు పాలీ ఇథిలిన్, పాలివినైల్ క్లోరైడ్, పాలీప్రొపిలీన్లతో తయారైన వాటిని వినియోగించాలి. ఈ రసాయనాల ధర రూ.280 నుంచి రూ.500 (20 లీటర్ల డబ్బా) వరకు ఉంటుంది. ధర ఎక్కువన్న కారణంతో తక్కువ ధరకు దొరికే నాసిరకం బాటిళ్లను వినియోగిస్తున్నారు. వీటి ధర రూ.100 నుంచి రూ.120 లోపే ఉంటుంది. వీటిలో త్వరగా బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.

### క్యాన్లలోనూ కానరాని పరిశుభ్రత..

వాటర్ క్యాన్లు సైతం శుభ్రత లేకుండా కనిపిస్తున్నాయి. వాటర్ క్యాన్లను ఆరునెలలకు ఒకసారి మార్చి కొత్తవి వినియోగించాలి. కానీ, ప్లాంట్ యజమానులు అలా చేయడం లేదు. ఏళ్ల తరబడి వాటినే వాడుతున్నారు. లోపల పాచిపట్టి ఉన్నా శుభ్రం చేయడం లేదు. మూడు అంచెల్లో వాటిని శుభ్రపరచాల్సిఉండగా జరగడం లేదు. మరోవైపు కొన్ని ఆర్వో ప్లాంట్లలో ప్లాస్టిక్ ట్యాంకులను వాడుతున్నారు. స్టీల్ ట్యాంకులనే వాడాలి. నిబంధన ప్రకారం 15 రోజులకోసారి ట్యాంకును శుభ్రపరిచి, ఎప్పుడు శుభ్రపరిచారో ట్యాంకుపై నమోదు చేయాలి. ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నది బహిరంగ రాహస్యమే.

హైదరాబాద్ వార్త

# పాతబస్తీలో గట్టి బందోబస్తు

**-పాతబస్తీలో పర్యటించిన కమిషనర్ సి.వి.ఆనంద్**
**-వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి : ఎంపి అసదుద్దీన్ ఓవైసీ**



పాతబస్తీ లాడ్‌బజార్‌లో పర్యటిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్



హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ సభలో మాట్లాడుతున్న దృశ్యం

చార్మినార్, మార్చి 28 ప్రభాతవార్త : రంజాన్ మాసంలోని చివరి శుక్రవారాన్ని జుమ్మాతుల్ విదా అంటారు. చారిత్రక మక్కామసీదులో శుక్రవారం జుమ్మాతుల్ విదా సందర్భంగా ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు మక్కామసీదుతో పాటు అన్ని మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాతబస్తీలోని చార్మినార్, మొగల్‌పుర, కాజీపుర, శాలిబండ, హుస్సేనీ ఆలం, ఘాన్సీ బజార్, మదీనా, దూద్‌బౌలి, కోకరివాడి, షక్కర్‌కోట, చార్‌కవాన్, కాలీకమాన్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది ముస్లిం సోదరులు మక్కా మసీదులో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. మక్కామసీదు ప్రాంగణంతో పాటు చార్మినార్, గుల్జా రాహౌస్, మొగల్‌పుర రహదారి, లాడ్‌బజార్, సర్దార్ మహల్ రహదారి తదితర ప్రాంతాలలోని రహదారులలో కార్పెంట్లను ఏర్పాటు చేశారు. జుమ్మాతుల్ విదా సందర్భంగా పాతనగరంలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాట్లు చేశారు. కాగా ట్రాఫిక్‌ను పాతబస్తీలో వేరే ప్రాంతాలు మీదుగా మళ్లించారు. పాతబస్తీలో పర్యటించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ ముస్లిం సోదరులు షబ్-ఎ- ఖదర్ వేడకులను గురువారం రాత్రి జరుపుకున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు . హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ గురువారం రాత్రి పలువురు పోలీస్ శాఖ అధికారులతో కలిసి చార్మినార్, లాడ్ బజార్, మక్కామసీదుతో పాటు పలు ప్రాంతాలను సందర్శించారు. లాడ్‌బజార్‌లో స్థానిక వ్యాపారులతో నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ రంజాన్, ఉగాది సందర్భంగా గట్టి బందో బస్తును ఏర్పాటు చేశామని తెలి పారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం డిసిపి స్నేహా మెహ్రా, చార్మినార్ సిఐ చంద్రశేఖర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి : ఎంపి అసదుద్దీన్ ఓవైసీ**

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబా ద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా కామాటి పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని వజీర్ అలీ మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఎంపి అస దుద్దీన్ ఓవైసీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ఆ యన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు పేరుతో ముస్లింల గుండెలపై గోలీ పెడుతున్నారని తెలిపారు. వక్ఫ్‌బోర్డు కమిటిలో ముస్లింలను కాకండ ఇతరులను ఏలా నియమిస్తారని, జిల్లా కలె క్టర్‌కు ఎందుకు అధికారం ఇస్తున్నారని, ఏప్రిల్ నెల రెండు, మూడు తేదీలలో పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టె అవకాశం ఉందని ఆయ న తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంఐఎం ప్రధాన కార్య దర్శి సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి ఎంఐఎం నాయకులు, పాల్గొన్నారు.



# అర్ధరాత్రి యువకుల హల్‌చల్

**-కారులో వెళ్తూ గన్‌తో గాల్లోకి కాల్పులు**

హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త

అర్ధరాత్రి ఓ కారు అతివేగంగా దూసుకొచ్చింది. కారు వేగానికి ఇతర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అంతే కాకుండా కారులో ఉన్న వ్యక్తులు చేసిన పని ఇప్పుడు సంచలనంగా మారింది. ఏం జరుగుతుందో తెలియక ప్రజలు వణికిపోయారు. ఇంతకీ కారులోని వ్యక్తులు ఏం చేశారు.. అందుకు పోలీసుల రియాక్షన్ ఏంటో ఇప్పుడు చూద్దాం. బంజారాహిల్స్‌లో కొందరు యువకులు హల్‌చల్ చేశారు. కారులో వెళ్తూ గన్‌తో గాల్లోకి కాల్పులు జరిపారు. అది కూడా అతివేంగా కారును నడుపుతూ బీభత్సం సృష్టించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 26న కొందరు యువకులు కారులో బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో బీభత్సం సృష్టించారు. ఓ యువకుడు అతివేగంగా కారును నడుపుతుండగా.. మరో యువకుడు గన్‌తో గాల్లోకి కాల్పులు జరిపాడు. ఒక్కసారిగా తుపాకీ శబ్ధం వినిపించడంతో అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని ఏం జరిగింది అనే విషయాన్ని అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు కారు ఎవరిది.. ఎక్కడి నుంచి వచ్చారు అనే దానిపై ఆరా తీస్తున్నారు. అలాగే కారులో ఉన్న వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడిపారా అనే దానిపై కూడా దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలిలో సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి కారు ఎవరిదో తెలుసుకునే పనిలో పడ్డారు పోలీసులు. కానీ కారుకు నెంబర్ ప్లేట్ లేదని తెలుస్తోంది. కారులో ఉన్న యువకులు 20 నుంచి 22 ఏళ్ల మధ్యలో ఉంటారని సమాచారం. ఇలా రోడ్డుపై అతివేగంగా కారు నడపడమే కాకుండా.. గాల్లోకి కాల్పులు జరపడాన్ని పోలీసులు కూడా సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా ఆ యువకులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. అయితే రోడ్లపై ఇలాంటి చర్యలను సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

## నకిలీ కరాచీ మెహందీ సీజ్

**మెహిదీపట్నం, మార్చి 28, ప్రభాతవార్త :** గుట్టు చప్పుడు కాకుండా నకిలీ మెహందీని తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు టపచ్చబుత్ర పోలీసులు. కార్వాన్ నటరాజ్ నగర్‌లో గుట్టు చప్పుడు కాకుండా నకిలీ కరాచీ మెహందీని తయారు చేస్తున్నట్టు సమాచారం రావడంతో గురువారం రాత్రి సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఓ ఇంటిపై దాడి చేసి నకిలీ మెహందిని సీజ్ చేశారు. నకిలీ మెహందీని తయారు చేస్తున్న యాసీన్, మోసిన్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి పోవడంతోపాటు నకిలీ మెహందీ విలువ రూ.5 లక్షలు ఉంటుందని ఇన్ స్పెక్టర్ ఏ.రాములు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా నకిలీ మెహందిని మార్కెట్ లో అమ్మడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు ఢీ కొనడంతో మహిళ మృతి

**పేట్ బషీరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త**

బస్సు ఢీ కొనడంతో ఓ మహిళ అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిని వివరాల ప్రకారం కొంపల్లి బ్రిడ్జి కింద పిల్లర్ నెంబర్ 8 సమీపంలో గల యూటర్న్ వద్ద బాదం సుజాత (50) శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో వారి సొంత గ్రామమైన అంబాల గ్రామం గుండాల మండలం యాదగిరి జిల్లా నుండి కొంపల్లిలోని వారు ఉంటున్న సాయిబాబా నగర్ కాలనీకి బయలుదేరింది. కొంపల్లిలో దిగి వెళ్తుండగా సుమారు మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో వెనక నుండి ఒక బస్సు టిజి08టి7616 ఢీ కొట్టింది. మహిళపై బస్సు అలాగే వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. బస్సు డ్రైవర్ అక్కడినుండి బస్సు వదిలేసి పారిపోయాడు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు. ఈ విషయంపై మృతురాలి భర్త దశరథ రెడ్డి ఫిర్యాదు మేరకు పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నరసింహులు గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రామంతాపూర్‌లో రోడ్డు తవ్వి వదిలేసిన అధికారులు



హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త

ఉప్పల్ నియోజకవర్గం, రామంతపూర్ డివిజన్‌లోని ఈస్ట్ శ్రీనివాసపురంలో అధికారుల నిర్లక్ష్యయంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ.25లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం కోసం రోడ్లను తవ్వేశారు. ఈ క్రమంలో డ్రైనేజీని బాగు చేయాల్సి ఉన్నా మరమ్మతు పనులు చేపట్టడం లేదు. డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో సీసీ రోడ్లను వేయడం లేదు. దీంతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి. ఫలితంగా రోడ్లపై కంకర తేలి, పొంగుతున్న మురుగు నీటితో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే.. రేపు చేస్తాం.. ఎల్లుండి చేస్తామని దాటవేస్తున్నారే తప్ప పనులు మాత్రం చేయడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టం కనిపిస్తోంది. నెలరోజుల నుంచి తమ వాహనాలను రోడ్ల మీద పెట్టుకోవాల్సి వస్తుందని కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే కాలనీలో డ్రైనేజీని బాగు చేసి, సీసీ రోడ్లు వేయాలని కోరుతున్నారు.

**డ్రైనేజీ బాగు చేస్తేనే.. రోడ్లు వేస్తాం : ఏఈ శ్వేత**

ఈస్ట్ శ్రీనివాసపురంలో సీసీ రోడ్లు వేయలంటే డ్రైనేజీ బాగు చేయాలి. అందుకోసం సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులకు చెప్పాం. త్వరలో ఆ పనులు పూర్తికాగానే సీసీ రోడ్లు వేస్తాం. వీలైనంత తొందరగా పనులు చేపట్టి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం..

## సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ హుండీ ఆదాయం రూ 14,07,437లు



శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి హుండీ లెక్కింపు దృశ్యం.

బేగంపేట మార్చి 28,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. అమ్మ వారి హుండీ ఆదాయం నోట్లు రూ 13,09,16లు కాయిన్స్ రూ 98277లు మొత్తం రూ 14,07,437లు వచ్చినట్లు ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి తెలియజేసారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసశర్మ, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్లు సురిటి కామేశ్వర్, రామేశ్వర్, మాజీ ట్రస్ట్‌బోర్డు మెంబర్ కే.ఎం.కృష్ణ, పిల్లి ప్రకాష్, గౌరీశంకర్ మరియూ భక్తుల సమక్షంలో హుండీలు విప్పి లెక్కింపు చేసారు.

# కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించగలం

**-రాజకీయంగా ఇంకా రాణించాల్సి ఉంది.**
**-వైశ్యులు ఎక్కడ ఉంటే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది :మాజీ ఎంపి టిజి వెంకటేష్**



సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్ గుప్తా

ఎల్.బి.నగర్, మార్చి 28 ప్రభాతవార్త: వైశ్యులు ఎక్కడ ఉంటే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది అని కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించగలమని మాజీ ఎంపీ టీజీ.వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగ్ మహాసభ మహోత్సవం నాగోల్ పీఎంఆర్ కన్వెన్షన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శారద ఉప్పల, జనరల్‌సెక్రటరీ కాచం సుష్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టీజీ వెంకటేష్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, సుధీర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాడి లక్ష్మీనారాయణ, వి3 ఛానల్ కాచం ఫౌండేషన్ అధినేత కాచం సత్యనారాయణగుప్త, స్టేట్‌ఉమెన్స్ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ఇండియన్ కూచిపూడి ఎక్స్‌పెనెంట్ అండ్ మ్యూజిక్ టీచర్ పద్మజారెడ్డి, ప్రముఖగాయని కౌసల్య హాజరై మాట్లాడుతూ ఇంటికి ఇల్లాలే అందమని, మహిళ బాగుంటేనే సమాజం బాగుంటుందని, సమాజంలో మహిళ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకెళ్లాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం అన్నట్టుగా ఒక మహిళ విద్యావంతురాలై సమాజం కోసం తోడ్పడుతూ అనేక వేల మందిని ప్రోత్సహిస్తూ వారిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా శక్తివంతమైన మహిళ అన్నారు. కార్యక్రమంలో మహిళల ఫ్యాషన్ షో కార్యక్రమానికి హైలెట్గా నిలిచింది. అదేవిధంగా తంబోలా ఆటలు నిర్వహించారు.

కార్యక్రమానికి హాజరైన అతిథులను డాక్టర్ శారద ఉప్పల, జనరల్ సెక్రటరీ కాచం సుష్మలు శాలువా పూల బొకేలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ అడిషనల్ జనరల్ సెక్రటరీ సామ్రాజ్యలక్ష్మి మాజీ ప్రెసిడెంట్ అంబాల లక్ష్మి, భవాని రాయపూడి, తిరుమలేశ్వరి పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు

**-చలికాలానికి చెల్లు..ఉక్కపోతతో ప్రజలు సతమతం**



హైదరాబాద్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఎండాకాలం వచ్చేసింది. రోజురోజుకు ఎండలు ముదిరిపోతున్నాయి. చలికాలం పూర్తికాక ముందే ఎండలు మొదలయ్యాయి. ఫిబ్రవరి మొదటివారంలోనే పగటి పూట 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడంతో మధ్యాహ్నం ఎండ తీవ్రత పెరిగింది. ఆదివారం నగరంలో గరిష్ఠంగా 33.4 డిగ్రీలు, కనిష్ఠంగా 18 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఫిబ్రవరి మొదటివారంలోనే పరిస్థితులు ఇలా ఉంటే మార్చి, ఏప్రిల్ నెలల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఏ స్థాయిలో పెరుగుతాయోనని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఆదివారం పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత 35 డిగ్రీలు దాటింది. రాత్రిపూట సైతం క్రమంగా కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగి 19 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. ఇది సాధారణం కంటే ఒక డిగ్రీ ఎక్కువ. నిన్న మొన్నటి వరకు చలితీవ్రతతో వణికిపోయిన నగరవాసులు ప్రస్తుతం ఎండలతో అల్లాడిపోతున్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సూర్యుడు మండిపోతుండటంతో ఇళ్లలో వేడి పెరుగుతోంది. సాధారణంగా ఫిబ్రవరి ఆఖరి వారంలో ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి.

మార్చి ఒకటి నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది నగరంలో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు నమోదు అయ్యే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు. ప్రజలంతా ఎండల విషయంలో అప్రమత్తగా ఉండాలని చెబుతున్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ అత్యవసరం

**-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



అంబేద్కర్ చిత్ర పటంతో మైనంపల్లి

**అల్వాల్, మార్చి 28 (ప్రభాతవార్త):** ఎఐసిసి పిలుపు మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ మరియు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట పార్టీ చేపట్టిన కార్యక్రమం శుక్రవారం అల్వాల్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ప్రారంభించారు. కొంపల్లి బస్‌స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మైనంపల్లితో పాటుగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందని మైనంపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ది కోసం రాజ్యాంగాన్ని మార్చే సాహసానికి ఎన్డీఏ పావులు కదుపుతోందన్నారు. దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టడానికి సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం నేతలు స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. కేంద్రంలో విద్యుత్ సమస్య ఉందని తెలియడంతో మైనంపల్లి సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్ నాథ్‌తో పాటుగా నేతలు అశోక్‌రెడ్డి, సిఎల్ యాదగిరి, లక్ష్మీ కాంత్ రెడ్డి, కృష్ణగౌడ్, భాస్కర్, మల్లెల శివ పాల్గొన్నారు.

## నాక్ ఇంజనీర్ల వెనుక ఉన్న వారిని శిక్షించాలి

**-లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ**

**అల్వాల్, మార్చి 28 (ప్రభాతవార్త):** నాక్ ఇంజనీర్లపైన జిహెచ్ఎంసి తీసుకున్న చర్యలు మంచి పరిణామమని లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసలు సూత్రదారులను వదిలి పాత్రదారులను బలి పశువు చేయడం కూడా సమర్థనీయం కాదన్నారు. తమపై ఉన్న పెద్ద తలకాయలు అదేశాలు మేరకు వారి చర్యలు ఉంటాయన్నది అందిరికి తెలిసిన విషయమని పేర్కొన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సూత్రదారులను గుర్తించి నాడే సమస్య తీరుతుందన్నారు. అక్రమ నిర్మాణాలు, సెల్లార్లపై అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించలేదని తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణం పట్టణ ప్రణాళిక విభాగం పనితీరు పై దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

## కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గోవర్దన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త**

కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.గోవర్దన్ రెడ్డి మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించారు. గురువారం కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పి.గోవర్దన్ రెడ్డి సమీప ప్రత్యర్థి శ్రీనివాస్ రెడ్డి పై 96 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కే. భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ.సుదర్శన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎస్. హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా సైఫుల్ షరీఫ్, లైబ్రరీ సెక్రటరీగా ఎం. లావణ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కే.సురేష్, మహిళా సెక్రటరీగా బీఏఎన్‌ఎల్ లత, కమిటీ సభ్యులుగా జే. అఖిలరావు, తస్నీరు శ్రీకాంత్, బి. అర్చన గౌడ్, జె.భాను ప్రసాద్, జె.కళ్యాణి, ఏం. పద్మావతి, యు.రామకృష్ణలు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ఏదైనా పదవీకాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు.న్యాయవాదుల సంక్షేమానికి పాటు పడతామని,కోర్టు కాంప్లెక్స్ లో సదుపాయాల కల్పన కృషి చేస్తామని తెలిపారు. నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


## భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్య నివారణ



గానం చేస్తున్న ప్రముఖ సంగీత విద్వాంసుడు టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణామూరి

**చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్య నివారణ సాధ్యమవుతుందని ప్రముఖ సంగీత విద్వాంసుడు టీవీ, ఆలిండియా రేడియో కళాకా రుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి అన్నారు. ఇందులో భాగంగా కొన్ని సంవత్సరాల నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం తాళ్ళపాక అన్నమాచార్యుల వారి వర్ధంతి సందర్భంగా శ్రీ సాయశృతి మ్యూజిక్ అకాడమి అధ్వర్యంలో సంగీత కార్యక్రమం అకాడమి శిష్యబృందంతో కలిసి నిర్వహించారు. అన్నమయ్య సంకీర్తన గాన కార్యక్రమం అన్నమాచార్య ఆరాధన సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, శిష్య బృందం బుధవారం మహానగర సంకీర్తన గాన కార్యక్రమం జరిగింది. వర్ధమాన గాయనీమణులు నందిని, యామినిల సహకారంతో అకాడమీకి చెందిన సుమారు 50 మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. అలాగే టీటీడీ ఆస్థాన విద్వాంసుడు. దివంగత గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ స్వరపర్చిన అన్నమయ్య కీర్తనల గానంతో గరిమెళ్లకు నివాళులు అర్పించారు. హరిహర కళా క్షేత్రం సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



ఇంట్లో చెల్లా చెదురుగా పడి ఉన్న వస్తువులు

**అల్వాల్, మార్చి 28 ప్రభాతవార్త:** తాళం పగలు కొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు బంగారు నగలను తస్కరించిన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. చోరీకి సంబంధించి బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఓల్డ్అల్వాల్‌లోని రామాలయం వీధిలో నివాసం ఉంటున్న మహేందర్ గౌడ్ వరంగల్‌లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తుండగా భార్య పావని కొడుకుతో కలిసి ఉంటోంది. వారాసిగూడాలో నివాసం ఉంటున్న తండ్రి అనారోగ్యం బాధపడుతుండడంతో మహేందర్ గౌడ్ కుటుంబ మూడు రోజులు క్రితం అక్కడికి వెళ్ళాడు. శుక్రవారం ఉదయం స్థానికులు బాధితుని ఇంటి ప్రధాన ద్వారం తాళం పగలు కొట్టి తలుపు తెరిచి ఉండడాన్ని స్థానికులు గమనించారు. సమాచారాన్ని మహేందర్ గౌడ్‌కు తెలపగా ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తలుపుకు ఉన్న తాళం పగలు కొట్టి దొంగలు లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. బెడ్‌రూమ్‌లోని బీరువాలో ఉంచిన 16 తులాలు బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది కవిసమ్మేళనం

**శేరిలింగంపల్లి,మార్చి 28 ప్రభాతవార్త**

శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్‌లోని శ్రీవిశాఖ శారదాపీఠపాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయం ప్రాంగణంలో పాలకమండలి సహకారంతో ఫ్రెండ్స్‌వెల్ఫేర్అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. కవిసమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపన చేసి ప్రారంభించారు. కళాసింధు,టేగ్‌లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అధ్యక్షతన కవి సమ్మేళన కార్యక్రమం ఆద్యంతం రక్తికట్టించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన హస్యబ్రహ్మ,పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్య బాశెట్టిలత,శతావధాని డాక్టర్ ములుగు అంజయ్య, చిత్రకవితా సామ్రాట్ చింత రామకృష్ణ,సంచాలక చక్రవర్తి కటకం వెంకట రామశర్మ, అర్కిటెక్ మెండూరి సురేశ్‌బాబులు హాజరై మాట్లాడుతూ.. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించటం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయమని, ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక,తన ఊహాశక్తి కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైనా దర్శించి ముగ్ధమనోహరంగా, సరళంగా,భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వారే కవులన్నారు. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడన్నారు. వసంత ఋతువు నిత్య నూతనత్వానికి ప్రతీకని, వసంత కాలంలో కలిగేటటువంటి సహజసిద్దమైన ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతి క్షణం



ఉగాది కవిసమ్మేళనంలో ప్రసంగిస్తున్న హాస్యబ్రహ్మ శంకరనారాయణ,హజరైన డాక్టర్ ఆలపాటి తదితరులు

కవిత్వాన్ని పండిస్తాడన్నారు. వసంతంలో మావిచిగురు తిన్న కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతం తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలల్లో ముంచెత్తుతాడన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్దులైన 63మంది కవికోకిలలు తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిధులను, కవులను సాంప్రదాయ బద్దంగా వేదమంత్రాలతో శాలువ,పగిడి,జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని అర్కిటెక్ యెండూరి సురేశ్‌బాబు సౌజన్యంతో నిర్వహించారు. ఈకార్యక్రమంల ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి,వాణి సాంబశివరావు,అమ్మయ్యచౌదరి,పాలం శ్రీను,జనార్ధన్, జిల్ మల్లేశ్,నందూరి వెంకటేశ్వరరాజు, శివరామకృష్ణ,జీవీ రావు,సత్యనారాయణ,భమిడిపాటి,దేవాలయ పాలక మండలి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలన్న తీర్మానానికి ధన్యవాదాలు

**తార్నాక, మార్చి 28 ప్రభాతవార్త :** గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, బంజారా ప్రజా ప్రతినిధులకు సోమవారం పాలాభిషేకం కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 12 కోట్లకు పైగా లంబాడి బంజారా ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని నిన్న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. దాని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంజారా ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ నిర్ణయం బంజారా భాషను బతికించే విధంగా బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే విధంగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల గిరిజన బంజారా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేసి గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ నందు నాయక్, రాష్ట్ర నాయకులు హనుమంతు నాయక్,సతీష్ నాయక్, విశ్వనాథ నాయక్, రాజశేఖర్ నాయక్, వంశీ నాయక్, మోహన్ నాయక్, కృష్ణా నాయక్ తదితరులు.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేస్తున్న శరత్‌నాయక్ తదితరులు

## విశ్వావసునామ సంవత్సర ఉగాది సందర్భంగా నవ్య "వసంతోత్సవం"

**చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** విశ్వావసునామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని నవ్య నాటక సమితి, నవ్య సాహితీ సమితిల సంయుక్తాధ్వర్యంలో ఏప్రిల్ 4 శుక్రవారంనాడు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్.టి. ఆర్. కళామందిరంలో "వసంతోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, సమన్వయకర్త నిష్టల సుధామాల తెలియజేసారు. చిక్కడపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ (గోడపత్రిక) ను రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర, నవ్య సాహితీ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, ప్రముఖ నృత్యగురువులు డా. ఇందిరా హేమ, నిష్టల సుధామాల, శ్రీమణి వల్లూరిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ వసంతోత్సవం కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య ఫణీంద్ర రచించిన "శ్రీ రామాయణ తారావళి" దృశ్యకావ్యం ఆవిష్కరణ, ప్రముఖ కవులచే ఉగాది కవిసమ్మేళనం, అనంతరం భికళారత్నభి మాధవిమాల బృందంచే "వాసంతిక" కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రధానాంశాలుగా ఉంటాయని విజయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ నవ్య నాటక సమితి ప్రతి సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా "వసంతోత్సవం" నిర్వహించి, వివిధ రంగాల ప్రముఖులకు పురస్కారాలను అందిస్తూ, నృత్య సంగీత కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ మూర్తులు డా. ఓలేటి పార్వతీశం, ఆచార్య టి. గౌరీశంకర్ తదితరులు అతిథులుగా పాల్గొంటారని విజయ కుమార్ వివరించారు.

## చైన్స్ స్నాచింగ్ పాల్పడి అమ్మేందుకు ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

**మెహిదీపట్నం, మార్చి 28, ప్రభాతవార్త :** చైన్స్ స్నాచింగ్‌కు పాల్పడి అమ్మేందుకు ప్రయత్నించిన వ్యక్తిని హుమాయూన్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఈ మేరకు శుక్రవారం సౌత్ అండ్ వెస్ట్ జోన్ డిసిపి చంద్రమోహన్ మెహిదిపట్నం కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన ముమ్మిడి మోహన్ రెడ్డి, తమ బంధువులు మరణించడంతో అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఆర్టీసీ బస్సులో ఎక్కి మెహిదీపట్నం చేరుకున్నాడు. ఈ క్రమంలో బస్ స్టాప్ వద్ద అతడు దిగుతుండగా ఫుట్ బోర్డు వద్ద మెడలో ఉన్న చైన్ ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించారు. వెంటనే బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా మల్లేపల్లి మంగర్ బస్తి ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ రాథోడ్ 31 ప్రైవేట్ వర్కర్. గురువారం రాత్రి విజయనగర్ కాలనీలో బంగారు గొలుసులు అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన



వివరాలను వెల్లడిస్తున్న డిసిపి చంద్రమోహన్

లక్ష్మణ్ పోలీసులు పట్టుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. ఈ క్రమంలో పోలీసులు విచారించగా మూడు దొంగతనాలు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు తెలిపారు. కాగా నిందితుని వద్ద మూడున్నర తులాల బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ లో హుమాయున్ నగర్ సీఐ ఎస్. మల్లేష్, డిఐ బాలకృష్ణ తోపాటు క్రైమ్ సిబ్బందిని డిసిపి తో పాటు ఆసిఫ్ నగర్ ఏసిపి విజయ శ్రీనివాస్ అభినందించారు.

## రెండు కేసుల్లో రూ.1.70 లక్షల డ్రగ్స్ పట్టివేత

**- 27.51 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ స్వాధీనం**


**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త**

నాంపల్లి, మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు కేసుల్లో రూ.1.70 లక్షల విలువ చేసే 27.51 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను, ఎన్ ఫోర్స్‌మెంట్, ఎస్‌టఎఫ్ టీమ్‌లు పట్టు కున్నాయి.ముంబాయి అంధేరి ప్రాంతం నుంచి రంజాన్ షేక్ అనే వ్యక్తి డ్రగ్స్‌ను తీసుక వచ్చి నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులకు ఇస్తున్న సమయంలో హైదరాబాద్ ఏసీ ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్ టీమ్ కలిసి పట్టుకున్నారు.నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఇద్దరు వ్యక్తులకు 24.10 ఎండిఎంఎ డ్రగ్స్ ఇస్తు ఉండగా స్వాధీనం ఎన్ఫోర్స్ పోలీసులు ముగ్గురిని పట్టుకున్నారు.రంజాన్ షేక్ అనే వ్యక్తి. డ్రగ్స్‌ను హుస్సెన్‌సగర్ రైల్వేలో ముంబాయి నుంచి తీసుకొని వచ్చి డ్రగ్స్‌ను ఇఫ్తాన్, అన్వర్‌లను ఇస్తున్న సమయంలో ఎన్ఫోర్స్ టీం డ్రగ్స్ తోపాటు నిందితులను పట్టుకున్నారు. డ్రగ్స్ పట్టుకున్న కేసులో సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సై శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున్, కానిస్టేబుళ్లు కరణ్, శ్రీకాంత్, సాయి కుమార్, గోపాల్, ప్రసాద్, నవీన్, తరుణిలు ఉన్నారు.

**మల్కాజిగిరిలో 3.39 గ్రాముల డ్రగ్స్ పట్టివేత..**

మాల్కాజిగిరి ఆర్‌కెనగర్ ప్రాంతాల్లో డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఎస్‌టిఎఫ్‌బీ టీమ్ సీఐ బిక్షారెడ్డి, ఎస్సై బాలరాజు టీం కలిసి దాడి నిర్వహించి 3.39 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను పట్టుకున్నారు.బెంగుళూరు నుంచి లిఖిత్, హరికృష్ణ ఇద్దరు డ్రగ్స్‌ను తీసుకవచ్చి స్వాధీప్ అనే వ్యక్తి చేత అమ్మకాలు జరిపిస్తు ఉంటారు.డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్న స్వాధీప్‌ను ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ టీం పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడి వద్ద ఉన్న 3.39 గ్రాముల డ్రగ్స్‌తోపాటు ఒక స్కూటీ, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్ అమ్ముతున్న ఇద్దరిపై కూడ కేసు నమోదు చేశారు.డ్రగ్స్‌ను పట్టుకున్న టీమ్‌లో సీఐ, ఎస్సైలతోపాటు యాదగిరి, అరుణ్, శ్రీనివాస రెడ్డి, సాయికిరణ్‌లు ఉన్నారు.

## కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ఫిక్స్ డిపాజిట్ బాండ్‌ల పంపిణీ




ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, మార్చి 28 ప్రభాతవార్త :**

నాచారం డివిజన్ ఎర్రగుంట కు చెందిన విజయ్ కుమార్, లక్ష్మి,వెంకటేష్ శ్రీదేవి కులాంతర వివాహం చేసుకున్నారు.ఇద్దరు జంటలకు షెడ్యుల్డ్ కులాల డిపార్ట్‌మెంట్ నుంచి మంజూరైన రూ. 2 లక్షల 50 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, ఏఎస్‌ఓ డబ్ల్యు ఎస్సీ డిపార్ట్మెంట్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హిల్స్ కాలనీలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్

**నాచారం, మార్చి 28 ,ప్రభాతవార్త :** మల్లాపూర్ గ్రీన్ హిల్స్ కాలనీ లో ఉన్న మస్జీద్ ఈ మొహమ్మయదియా వద్ద కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన నిధులతో ఇఫ్తార్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతురి రాజు, కోయగూర బాలరాజ్, జానీ భాయ్, ఫాస్సిద్దీన్, ముజీబ్, శ్రీనివాస్ ఎస్.కిట్టు శ్రీనివాస్ రెడ్డి, జోష్ ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జయంత్, మల్లు భాయ్, సతీష్, ఫిరోజ్ పాల్గొన్నారు.

## అంతరించి పోకుండా కళల పరిరక్షణకు చర్యలు అవసరం : పురుషోత్తం

**చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** కళలు మానసిక ఆరోగ్యం కోసం అవసరం అని తెలుగు విశ్వవిద్యాలయం నూతన ప్రణాళికలు కళా ప్రక్రియ ల అభివృదికి రూపొందించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇ పురుషోత్తం సూచించారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా భక్తి సాహిత్య సాంస్కృతిక అధ్యయన కేంద్రం నిర్వహణ లో పదవీ విరమణ తరువాత నాటకం రంగస్థల ప్రముఖుడు ప్రదీప్ కుమార్ తెలుగు అనువాదం చేయగా డాక్టర్ వందన దర్శకత్వం లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య పురుషోత్తం మాట్లాడుతూ ఎనభై ఏళ్ళ పై బడినా ప్రదీప్ కుమార్ రంగస్థలం పై వున్న తపన విశేషం అన్నారు అయన రాష్ట్రం లో ఎక్కడ విద్యాలయం లో ఇనా విద్యార్థులకు నటన లో శిక్షణ ఇచ్చేందుకు అనుమతి ఇచ్చే అంశం పరిశీలన చేస్తాము అని హామీ ఇచ్చారు తెలుగు రాష్ట్రం కలసి వున్నపుడు కళలు సాహిత్యం బాగా వర్ధిల్లాలని అన్నారు నేడు తెలంగాణ లో అట్టి కళా ప్రదర్శనలు రవీంద్ర భారతి త్యాగరాయ గానసభ లో అంతగా లేవని అవేదన వ్యక్తం చేశారు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంత రావు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి యువత ఆసక్తి కలిగించాలి అని చెప్పారు ప్రముఖ వైద్యుడు డాక్టర్ చంద్ర శేఖర్ నాట్య గురువు డాక్టర్ రత్నశ్రీ కె వెంకటచారి నటుడు నరసింహా రావు తదితరులు ప్రదీప్ కుమార్ అంకిత భావం ను కొని యదారు పాల్గొన్నారు అతుల్య ఆర్ట్స్ అకాడమీ విద్యార్థినులు నాట్య అంశాలు ప్రదర్శించారు.



నాటకం రంగస్థల ప్రముఖుడు ప్రదీప్ కుమార్‌ను సత్కరించిన దృశ్యం

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : చంద్రశేఖర్ గౌడ్

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాతవార్త :**

తెలంగాణలో బీసీ లకు విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎర్రమంజిల్ లో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేశారు అనంతరం మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ బిల్ ను కేంద్రప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టి అమలు చేయాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని, క్రీమీ లేయర్ ఎత్తివెయ్యాలన్నారు. అదేవిదంగా రిజర్వేషన్‌ను రద్దు చేసి బీసీ లకు ప్రతి డిపార్ట్మెంట్ లలో బీసీ సెల్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2 వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యం లో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. డి. రమ మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్ సాధనకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. తెలంగాణ నుండి ప్రత్యేక రైల్ లో తెలంగాణ రాష్ట్ర నుండి వేల మంది ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వారాల శ్రీనువాస్, ఉపాధ్యక్షుడు ఆర్. జ్ఞానేశ్వర్, జగన్, బీసీ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విక్రమ్, మహిళా బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మంజులత , ట్రెజరర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

## ఫైనల్ కు చేరిన టూటోరూట్ టీం -టినైన్ గోల్ఫ్ టోర్నీ

**హైదరాబాద్,మార్చి 28, ప్రభాతవార్త :**

అరో రియాల్టీ టీనైన్ చాలెంజ్ టోర్నీలో ఫైనల్ బెర్తులు ఖరారయ్యాయి. శుక్రవారం హోరాహోరీగా సాగిన వేర్వేరు సెమీఫైనల్స్‌లో బంకర్ బస్టర్స్..సెమెట్రిక్‌పై, టూటోరూట్..లావిస్టా క్రూసేడర్స్‌పై గెలిచి టైటిల్ పోరుకు దూసుకెళ్లాయి. రెండో సెమీస్‌లో టూటోరూట్ 2.51.5తో క్రూసేడర్స్‌పై అద్భుత విజయం సాధించింది. సింగిల్స్‌లో టూటోరూట్ గోల్ఫర్ రే నోరోన్హ....రామ్(క్రూసేడర్స్)పై గెలువగా, శ్రీనివాసన్‌తో జరిగిన పోరును గౌతమ్ డ్రా చేసుకున్నాడు. డబుల్స్‌లో టూటోరూట్ ద్వయం దినేశ్‌కుమార్, అంగద్‌సింగ్..క్రూసేడర్స్ జోడీ వాసు,శ్వేతపై నెగ్గారు. మరో పోరులో టూటోరూట్ ద్వయానికి ఓటమి ఎదురైంది. అంతకుముందు హోరాహోరీగా సాగిన తొలి సెమీస్‌లో బంకర్ బస్టర్స్..సడెన్‌డెత్ ప్లేఆఫ్స్‌లో సెమెట్రిక్స్‌ను ఓడించింది.

## మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న బస్తీ వాసులు

**కంటోన్మెంట్,మార్చి 28 ప్రభాతవార్త:** రక్షణ శాఖ స్థలాల్లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న పలు బస్తీల్లో మంచినీరు, టాయిలెట్స్,విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు, తమకు సొంత ఇంటి కళ నెరవేర్చేందుకు అసెంబ్లీలో చర్చించి అమలు జరిగే విధంగా కృషి చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామని 108 బజార్, సాయిబాబా హట్స్, మట్‌పోర్ట్, అంబేడ్కర్ నగర్ పరిసర ప్రాంతాల వాసులు శుక్రవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించినందుకే కంటోన్మెంట్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావించానన్నారు. కంటోన్మెంట్ అదే విధంగా కంటోన్మెంట్ మహిళలను కోటీశ్వరులుగా తయారు చేసేందుకు పలు రకాల పథకాలను తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మారేడ్‌పల్లి 2 బిహెచ్‌కెలో అర్హులైన లబ్ధిదారులకు ఫ్లాట్లు కెటాయించేందుకు జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓలతో సంప్రదింపులు జరిపామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ ఏర్పాటు చేసి పర్యవరణాన్ని కాపడండి

**జీడిమెట్ల, మార్చి 28, ప్రభాతవార్త**

జిహెచ్ఎంసి పరిధి దాటి ఔటర్ రింగ్ రోడ్డు లోపల వందలాది వారాంతపు సంతలు జరుగుతున్నాయి. వారు గల్లీలో మెయిన్ రోడ్లపై పండ్లు కూరగాయలు నిత్యవసరకులు విక్రయిస్తూ చెడిపోయిన కాయగూరలు అక్కడే వదిలివేయడం, ఉదయం లేవగానే జిహెచ్ఎంసి మున్సిపల్ అధికారులకు పని భారంగా పెరగడం, వారు ఇచ్చిన పర్యావరణానికి, వ్యతిరేకంగా నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు వినియోగదారులను మోసగిస్తున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా తైబజారు పెట్టి వేలం పాడి అట్టి వదిలేపోయిన పదార్థాలు ఆ వేలంపాటిదారుడే తొలగించే విధంగా వారికి తెలియపరుస్తూ నాణ్యతలేని ప్లాస్టిక్ కావర్లు ఇవ్వకుండా చూసే బాధ్యత కూడా వారికి అప్పగించి ఈ యొక్క వేలం పాట నిర్ణయించినట్లయితే మనం పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని, అంతేకాకుండా కార్మికులకు కూడా పనిభారం తగ్గించినట్టవుతుంది. చెడిపోయిన కూరగాయలతో కంపోస్ట్ తయారు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి.

## సృజనాత్మక విలువలతో సృజన కార్యక్రమాలు

**చిక్కడపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** సృజన సాంస్కృతిక కార్యక్రమాలు సృజనాత్మక విలువలు కలవని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అభినందించారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై సృజన సాంస్కృతిక సాహిత్య సంస్థ సంస్థ చైర్మన్ అర్చన చౌదరీ, పూంజల రమ్యతేజ, పి.శశిసుధీర్ ఆధ్వర్యంలో రాబోయే ఉగాది పండుగ పురస్కరించుకొని జీవిత సాఫల్య పురస్కారం తో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ ను సత్కరించారు. రెవెన్యూ శాఖ మంత్రి ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మీ నీ ప్రముఖ వైద్యుడు అఖిల్ దాడి నీ సీనియర్ జర్నలిస్ట్ ఏ ఏ వి ప్రసాద్ ను అపోలో ఆస్పత్రిలో డైటీసియన్ హరిత శ్యామ్ సీనియర్ జర్నలిస్ట్ వల్లేశ్వర్ లను సృజనా ప్రతిభా పురస్కారాలు తో సాంస్కృతిక సంస్థల ప్రముఖులు వంశీ రామరాజు వెంకట రెడ్డి నాట్య గురువు ప్రసన్న రాణి సీనియర్ పాత్రికేయుడు అర్ వి రమణ లను ఉగాది పురస్కారంతో సత్కరించారు.

## మీర్‌పేట్ పిఎస్‌లో ఆక్రమణదారులపై హైడ్రా ఇన్స్‌పెక్టర్ ఫిర్యాదు

**సరూర్‌నగర్, మార్చి 28 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ బోయపల్లి ఎన్‌క్లేవ్ కాలనీలో ఆక్రమణలకు సంబంధించి పలువురిపై హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేష్ స్థానిక మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ ప్రాంతంలో రోడ్లను, ఓపెన్ స్థలాన్ని కబ్జా చేశారని కాలనీవాసులిచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశాలతో గురువారం హైడ్రా బలగాలతో వచ్చిన ఇన్స్‌పెక్టర్ తిరుమలేష్ కూలి ్చవేతలు జరిపిన సంగతి విదితమే. బోయపల్లి ఎన్‌క్లేవ్ కాలనీలో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు జరిపారని వచ్చిన ఫిర్యాదుల మేరకు బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను, ప్రీ కాస్ట్ ప్రహరీగోడలను, ఓపెన్ స్పేస్‌గా పేర్కొంటున్న 236 గజాల స్థలంలో కూల్చివేతలు జరపగా స్థానిక పట్టాదారులైన బోయపల్లి కుటుంబానికి చెందిన పలువురు అడ్డుకోవడం, వాగ్వివాదాలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే అడ్డుకున్న వారిని నిలువరించిన హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేష్ కూల్చివేతలు పూర్తి చేసుకొన్న అనంతరం అదే రోజు సాయంత్రం మీర్‌పేట్ పిఎస్ లో ఫిర్యాదు చేశారు. ఆక్రమణలకు సంబంధించి స్థానిక అల్మాస్‌గూడ గ్రామస్తులైన బోయపల్లి వెంకట్‌రెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి, బోయపల్లి మణికాంత్‌రెడ్డిలతో పాటు మరికొందరిపై ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కోరారు.

**బోయపల్లి వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులపై కేసులు నమోదు**

కాగా హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మీర్‌పేట్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి వారిపై ఎఫ్ఐఆర్ చేశారు. ఇందులో భాగంగా వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మణికాంత్‌రెడ్డి తదితరులపై క్రైమ్ నెంబర్ 386/2025 పై అండర్ సెక్షన్ 329(3), ఆర్/డబ్లూ 3(5) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రముఖులు



బేగంపేట ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ,కాంగ్రెస్ యువనాయకుడు అభిషేక్ అడపా తదితరులు.

**బేగంపేట మార్చి 28,ప్రభాతవార్త**

బేగంపేట పైగా ప్యాలెస్‌లో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ యువనాయకులు అభిషేక్ అడపా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు.ఈ విందులో కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముఖ్య అతిధిగా పాల్గొనగా గౌరవ అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, ఉజ్మాషాకీర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్‌యాదవ్,కట్టెల శ్రీనివాస్‌యాదవ్,సత్యంశ్రీరంగం,శేరి సతీష్‌రెడ్డితో పాటు వివిధ రంగాలకు చెందిన పలువురు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లీం సోదరులకు విందు ఏర్పాటు చేసారు.పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఈ సందర్భంగా అభిషేక్ అడపా మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తనకెంతో సంతోషాన్ని కల్గించిందన్నారు.

## 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అతుకూరి మొల్ల

**చిక్కడపల్లి మార్చి 28 ప్రభాతవార్త:**

16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అతుకూరి మొల్ల అని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి మొల్ల రామాయణ రచయిత్రి ఆతుకూరి మొల్ల యాదిలో కార్యక్రమం గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధిచెందిన రామాయణాన్ని రాసిన చరిత్ర కవయిత్రి మొల్లకే దక్కిందన్నారు. ఆమె రచనా శైలిలో చాలా సరళమైందని, రమణీయమైందన్నారు. కవితల్లిన తొలి తెలుగు విదుషీమణి అని, రామాయణ కావ్యరచనా రసధుని అని ప్రశంసించారు. మొల్ల రామయణాన్ని ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుందని, ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసినట్లు చరిత్ర చెబుతోందని, ఆ మహనీ యురాలి రచన ఆనాటి పద్దతికి విరుద్దంగా వాడుక భాషకు దగ్గరగా ఉందన్నారు. కార్యక్రమంలో స్వరకిన్నెర చింతపూడి త్రినాథ రావు, జివిఆర్ ఆరాధన సంస్థల అధినేత గుదిబండి వెంకటరెడ్డి, గానసభ సభ్యుడు శంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

